
ప్రథమ అధ్యక్షత్వ సందేశము, జూలై 2014



**అధ్యక్షులు**
**హెన్రీ బి. ఐరింగ్ చేత**
ప్రథమ అధ్యక్షత్వములోని
మొదటి సలహాదారులు

# హృదయాలు త్రిప్పబడు వాగ్దానము

మా అమ్మ, మిల్‌డ్రెడ్ బెన్నియన్ ఐరింగ్, అమెరికా, యూటా, గ్రాంగర్‌లో వ్యవసాయ కమ్యూనిటీలో పెంచబడింది. ఆమె అన్నలలో ఒకరు, రాయ్ గొఱ్ఱెలను పెంచే కుటుంబ వృత్తిని చేపట్టాడు. యువకునిగా అతడు అనేక వారాలు ఇంటికి దూరంగా గడిపేవాడు. కొంత కాలానికి అతనికి సంఘంపై ఆసక్తి సన్నగిల్లింది. చివరకు, అతడు అమెరికాలోని ఐడాహోకు మారాడు, వివాహం చేసుకున్నాడు మరియు ముగ్గురు పిల్లలను కలిగియున్నాడు. అతని భార్యకు 28 సంవత్సరాలు కలిగి మరియు వారి పిల్లలు చిన్నవారిగా ఉన్నప్పుడు అతడు 34 సంవత్సరాల వయస్సులో చనిపోయాడు.

రాయ్ యొక్క చిన్న కుటుంబము ఐడాహోలో ఉండి, మా అమ్మ దాదాపు 2,500 మైళ్ళు (4,025 కిమీ) న్యూజెర్సీకి వెళ్ళిపోయినప్పటికిని, ఆమె తరచుగా వారికి ప్రేమ, ప్రోత్సాహించు లేఖలను వ్రాసేది. మా మావయ్య కుటుంబము మా అమ్మను అప్యాయంగా "మిడ్ అత్త" అని సూచించేవారు.

సంవత్సరాలు గతించాయి, మరియు ఒకరోజు మా బంధువులలో ఒకరినుండి నాకు ఫోను వచ్చింది. రాయ్ యొక్క విధవరాలు చనిపోయిందని నేను చెప్పబడ్డాను. "మిడ్ అత్త నీకు తెలియజేయాలని కోరేది," మా బంధువు చెప్పాడు. మిడ్ అత్త చాలా కాలంక్రితం చనిపోయింది, కాని ఆ కుటుంబము ఆమె ప్రేమను అనుభూతిచెందింది మరియు నాకు చెప్పటానికి సమీపించారు.

మా అమ్మ తన కుటుంబములో ఒక పాత్రను ఎంతగా నెరవేర్చిందో, యేసు క్రీస్తు యొక్క సువార్తను తేవాలని వారు కోరుకున్న బంధువులకు దగ్గరగా జీవించుట ద్వారా నీఫై ప్రవక్తలు తమ కుటుంబాలలో నెరవేర్చిన పాత్రను పోలియుండుట నాకు ఆశ్చర్యము కలిగించింది. నీఫై ఒక గ్రంథమును వ్రాసాడు, అది వారి గోత్ర జనకుడు, లీహై యొక్క విశ్వాసమునకు తన సహోదరుల యొక్క పిల్లలను ప్రభావితం చేస్తుందని అతడు ఆశించాడు. మోషైయ యొక్క కుమారులు లీహై యొక్క వంశస్థులకు సువార్తను వారు ప్రకటించినప్పుడు అదే ప్రేమను కనబరిచారు.

కుటుంబాలలో ప్రేమను అనుభూతిచెందుటకు మనకు విధానాలను ప్రభువు దయచేసారు అవి శాశ్వతంగా కొనసాగగలవు. నేడు సంఘములో యౌవనులు తమ హృదయాలు వారి కుటుంబాలవైపు త్రిప్పబడుటను భావిస్తున్నారు. ఈ జీవితంలో రక్షణ విధులను పొందుటకు అవకాశము కలిగిలేని కుటుంబ సభ్యుల పేర్ల కొరకు వారు పరిశోధిస్తున్నారు. వారు ఆ పేర్లను దేవాలయమునకు తీసుకొని వెళ్ళుచున్నారు. వారు బాప్తీస్మపు నీళ్ళలోనికి ప్రవేశించినప్పుడు, వారు ప్రభువు యొక్కయు మరియు కుటుంబ సభ్యుల కొరకు బదులుగా చేయు విధులను ఎవరైతే నెరవేరుస్తారో వారి ప్రేమను అనుభూతి చెందు అవకాశమును వారు కలిగియున్నారు.

నాకు ఫోనుచేసి, "మా అమ్మ చనిపోయింది, మరియు మిడ్ అత్త నీవు తెలుసుకోవాలని కోరుతుంది," అన్న నా

బంధువు యొక్క స్వరములో ప్రేమను నేనింకా గుర్తుంచుకున్నాను.

కుటుంబ సభ్యుల కొరకు విధులను నెరవేర్చు మీరు, మోషైయ కుమారులు మరియు నీఫై ప్రవక్త వలె, ప్రేమతో చేరుకుంటున్నారు. వారివలె, మీరు మీ అర్పణను అంగీకరించు వారి కొరకు సంతోషమును మీరు అనుభూతిచెందుతారు. దూరపు కుటుంబ సభ్యుల మధ్య తన మిషనరీ సేవ గురించి చెప్పిన అమ్మోన్ వలె అదేవిధమైన గొప్ప తృప్తిని అనుభవించుటకు మీరు కూడా ఆశించవచ్చు:

"కాబట్టి, మనము మహిమపరచుదుము, అవును, ప్రభువునందు మనము మహిమ పరచుదము. అవును, మనము ఆనందించుదుము, ఏలయనగా మన సంతోషము సంపూర్ణమాయెను, అవును, మనము మన దేవుని నిత్యము స్తుతించెదము. ఇదిగో ప్రభువు నందు ఎవరు ఎక్కువగా మహిమపరచెదరు? అవును, మనుష్య సంతానము యెడల ఆయన గొప్ప శక్తిని గూర్చి మరియు ఆయన కనికరమును గూర్చి మరియు ఆయన దీర్ఘ శాంతమును గూర్చి ఎవరు అతి ఎక్కువగా చెప్పగలరు? ఇదిగో, నేను మీతో చెప్పుచున్నాను, నేననుభవించుచున్న దాని అతి చిన్నభాగమును నేను చెప్పలేను" (ఆల్మా 26:16).

వారెక్కడ ఉన్నప్పటికిని—మీ కుటుంబ సభ్యుల కొరకు మీకుగల ప్రేమ యొక్క భావనలు—ఏలీయా వస్తాడనే వాగ్దానము యొక్క నెరవేర్పు. అతడు వచ్చాడు. పిల్లల హృదయాలు వారి తండ్రుల వైపు త్రిప్పబడుతున్నాయి, మరియు తండ్రుల హృదయాలు వారి పిల్లలవైపు త్రిప్పబడుతున్నాయి (మలాకీ 4:5–6 చూడుము; జోసఫ్ స్మిత్–చరిత్ర 1:38–39 చూడుము). మీ పూర్వీకుల పేర్లను కనుగొనాలనే ప్రేరణను మీరనుభవించినప్పుడు, మీరు ఆ ప్రవచనము యొక్క నెరవేర్పును అనుభవిస్తున్నారు.

హృదయాలు త్రిప్పబడు వాగ్దానము నెరవేర్చబడిన సమయంలో జీవించుట ఒక దీవెన. మిల్డ్రెడ్ బెన్నియన్ ఐరింగ్ తన హృదయంలో ఆ ప్రేరణను అనుభవించింది. ఆమె తన అన్న కుటుంబాన్ని ప్రేమించింది, మరియు ఆమె వారిని చేరుకున్నది. ఆమె వారిని ప్రేమించిందని వారు ఎరుగుదురు కనుక మిడ్ అత్తను ప్రేమించుటకు వారి హృదయాలు త్రిప్పబడుటను వారనుభవించారు.

---

**ఈ సందేశము నుండి బోధించుట**

మీరు దర్శించువారితో ఏలీయా ఆత్మ గురించి ప్రవచనాలను చదువుటకు మీరు కోరవచ్చు (మలాకీ 4:5–6 చూడుము; జోసఫ్ స్మిత్–చరిత్ర 1:38–39 చూడుము). వర్గీకరణ, ఫోటోగ్రఫీ, మరియు బ్లాగింగ్ వంటి సాధనాలు కలిపి కుటుంబ చరిత్రతో చేర్చబడు విధానాలను చర్చించుము. మీరు దర్శించు వారికి ఇవి తెలియని యెడల, వాటిని వారికి చూపుటకు కొంత సమయాన్ని తీసుకొనుటకు ఆలోచించుము.

## యువత

# మా మామ్మ గురించి తెలుసుకొనుట

**జ్యూవిలిన్ కార్టర్ చేత**

నా యువతుల ప్రాజెక్టులలో ఒక దానికొరకు, అమెరికా, మెసా, ఆరిజోనాలోని కుటుంబ చరిత్ర కేంద్రములో మైక్రో ఫిల్ముల షీట్లను వెదకుట ద్వారా మా మామ్మ తన పూర్వీకులను కనుగొనుటలో సహాయపడుటకు నేను స్వచ్ఛందంగా ఒప్పుకున్నాను. మేము ప్రక్కప్రక్కన కూర్చొని మా కుటుంబము కోసం వెదకినప్పుడు, నేను ఆశ్చర్యపడసాగాను: "నా ప్రక్కనే ఉన్న మా మామ్మ గురించి నాకు నిజంగా ఎక్కువగా తెలుసా?"

మేము అనేక కుటుంబ సభ్యులను కనుగొన్నాము, వారి సమాచారమును సిద్ధపరిచాము, మరియు వారి బాప్తీస్మములు మరియు నిర్ధారణలను నెరవేర్చుటకు మెసా ఆరిజోనా దేవాలయమునకు వెళ్ళాము. కొంతకాలం తర్వాత, మా మామ్మ తన కుటుంబ చరిత్ర యొక్క సంకలనపు కట్టను నాకు ఇచ్చింది.

ఆమె కీళ్ళనొప్పులతో బాధపడుచున్నది కనుక, టైపు చేయటం మా మామ్మకు చాలా బాధాకరమైనది. కంప్యూటరుతో ఆమెకు సహాయపడుటను నేనాందిస్తున్నాను. కలిసి, మా కుటుంబ ఆత్మీయ ప్రయోజనము కొరకు తన జీవితమునుండి వృత్తాంతములను మేము వ్రాస్తాము. ఆమె జీవితంలో ఒక భాగంగా ఉండుటను నేను ప్రేమిస్తున్నాను మరియు ఈ ప్రాజెక్టులపై మేము కలసి పనిచేసినప్పుడు, సంఘ చరిత్ర గురించి చాలా ఎక్కువగా నేర్చుకుంటున్నాను.

*ఇప్పుడు రచయిత అమెరికా, వర్జీనియాలో నివసిస్తున్నది.*

## పిల్లలు

# గృహంలో ప్రేమ

*నున్న పరలోకము దయతో నవ్వుతుంది*
*గృహంలో ప్రేమ ఉన్నప్పుడు;*
*ప్రపంచమంతా ప్రేమతో నింపబడుతుంది*
*గృహంలో ప్రేమ ఉన్నప్పుడు.*
*(“ఇంటి వద్ద ప్రేమ,”* కీర్తనలు, *నెం. 294)*

పై మనం సంతోషంగా ఉండగలుగునట్లుగా మన కుటుంబాలను ప్రేమించాలని పరలోక తండ్రి మనల్ని కోరుచున్నారు. మన కుటుంబాలకు మనము ఎంత ఎక్కువగా సేవ చేస్తే, అంత ఎక్కువగా పరలోక తండ్రిని మరియు మన కుటుంబ సభ్యులను మనము ప్రేమిస్తాము.

ఒక కాగితముపై హృదయాకారములను గీసి వాటిని కత్తిరించుము. వాటిపై సంతోషకరమైన మాటలు వ్రాయుము లేక బొమ్మలు గీయుము మరియు మీ కుటుంబ సభ్యులకు వాటిని రహస్యంగా అందచేయుము. అది వారిని ఎంత సంతోషంగా చేస్తుందో గమనించుము!

© 2014 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/14. అనువాద ఆమోదము: 6/14.
Translation of *First Presidency Message, July 2014* యొక్క అనువాదము. Telugu 10867 421

దర్శించి బోధించు సందేశము, జూలై 2014

# యేసు క్రీస్తు యొక్క దైవిక మిషను: న్యాయవాది

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

*ప్రార్థనాపూర్వకంగా ఈ సందేశాన్ని చదువుము, మరియు దేనిని పంచుకోవాలో తెలుసుకొనుటకు వెదకుము. రక్షకుని యొక్క జీవితము మరియు మిషనును గ్రహించుట ఆయనయందు మీ విశ్వాసము ఏవిధంగా హెచ్చించును మరియు దర్శించు బోధన ద్వారా మీకు కావలికాయు వారిని దీవించును? అధిక సమాచారము కొరకు reliefsociety.lds.org వెళ్ళుము.*

*రక్షకుని కార్యము యొక్క దశలను తెలిపే దర్శించి బోధించు సందేశముల క్రమములో ఇది భాగము.*

యేసు క్రీస్తు తండ్రితో మన న్యాయవాది. న్యాయవాది అనుమాట "మరొకరి కొరకు వేడుకొను ఒకరు"[1] అను అర్థమిచ్చు లాటిన్ మూలాలను కలిగియున్నది. అవగాహన, న్యాయము, మరియు దయను ఉపయోగిస్తూ రక్షకుడు మన కొరకు వేడుకుంటారు. దీనిని తెలుసుకొనుట మనల్ని ప్రేమ మరియు ఆయన ప్రాయఃశ్చిత్తము కొరకు కృతజ్ఞతతో నింపగలదు.

"తండ్రితో న్యాయవాదిగా ఉన్న (యేసు క్రీస్తు)ను వినుము, ఆయన యెదుట మీ హేతువును ఆయన వేడుకుంటారు—

"తండ్రీ, పాపము చేయని వాని యొక్క బాధలను మరియు మరణమును చూడుము, ఆయనయందు మీరు బహుగా సంతోషించియున్నారు: చిందించబడిన మీ కుమారుని రక్తము, మీరు మహిమపరచబడులాగున మీరిచ్చిన ఆయన రక్తమును చూడుము;

"కాబట్టి, తండ్రీ, నా నామమునందు విశ్వసించు ఈ నా సహోదరులను కనికరించుము, ఆలాగున వారు నా యొద్దకు వచ్చి, నిత్య జీవమును కలిగియుందురు" (సి మరియు ని 45:3–5).

మన న్యాయవాదిగా క్రీస్తును గూర్చి, పన్నెండుమంది అపొస్తలుల కోరము యొక్క ఎల్డర్ డి. టాడ్ క్రిస్టాఫర్‌సన్ ఇలా అన్నారు: "ఏ క్షణమందైనా, మరియు ఏ పరిస్థితులోనైనా ప్రార్థన ద్వారా కృప యొక్క సింహాసనమును సమీపించుట, నా పరలోక తండ్రి నా మనవి ఆలకిస్తారని, నా న్యాయవాది, రక్తము చిందించి, పాపము చేయని ఆయన, నా హేతువును వేడుకొంటారని తెలుసుకొనుట నాకు చాలా గొప్ప ప్రాముఖ్యమైనది."[2]

**లేఖనముల నుండి**

మోషైయ 15:8–9; మొరోనై 7:28; సిద్ధాంతము మరియు నిబంధనలు 29:5; 110:4

**మన చరిత్ర నుండి**

ప్రభువు సంఘము యొక్క చరిత్ర అంతటా, యేసు క్రీస్తు యొక్క శిష్యురాళ్ళు ఆయన మాదిరిని అనుసరించారు. ఎస్తేరు విశ్వాసురాలు మరియు ధైర్యముగల న్యాయవాది. ఆమె బంధువు మొర్దకై యూదులు నాశనము చేయబడాలనే రాజు ప్రకటన యొక్క ప్రతిని ఆమెకు పంపాడు మరియు ఆమె 'తన జనుల విషయమై (రాజు) సుముఖమందు విన్నపము చేయుమని" అతడు ఆమెకు చెప్పెను. అతడు అన్నాడు: "నీవు ఈ సమయమును బట్టియే రాజ్యమునకు వచ్చితివేమో ఆలోచించుకొనుమని చెప్పుమనెను?" (ఎస్తేరు 4:8, 14).

ఆమె జనుల కొరకు న్యాయవాదిగా ఉండు అపాయమును లక్ష్యపెట్టకుండా, ఎస్తేరు అంగీకరించింది: "ప్రవేశించుట న్యాయవ్యతిరిక్తముగా నున్నను, నేను రాజునొద్దకు ప్రవేశించుదును; నేను నశించిన నశించెదను" (ఎస్తేరు 4:8, 14).

తరువాత ఎస్తేరు రాజుతో వినయముగా మాట్లాడింది మరియు "అతని పాదములమీద పడి, . . . యూదులను నాశనము చేయు. . . తాకీదులను రద్దు చేయమని, కన్నీళ్ళతో అతని వేడుకొనెను." ఆమె అన్నది, "నా వంశము యొక్క నాశనమును చూచి నేను ఏలాగు సహింపగలను?" (ఎస్తేరు 8:3, 5–6 చూడుము). రాజు హృదయము మృదువుగా చేయబడింది, మరియు అతడు ఆమె మనవిని దయచేసాడు.[3]

**వివరణలు**


1. See RussellM. Nelson, “Jesus Christ—Our Master and More” (Brigham Young University fireside, Feb. 2, 1992), 4; .
2. D.Todd Christofferson, “I Know in Whom I Have Trusted,” Ensign, May 1993, 83.
3. See also *Daughters in My Kingdom: The History and Work of Relief Society* (2011), 180.


## దీనిని ఆలోచించుము

యేసు క్రీస్తు యొక్క న్యాయవాదత్వము ఇతరులకు దయ మరియు క్షమాపణను ఇచ్చుటకు మనల్ని ఏవిధంగా ప్రేరేపించును?


© 2014 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది.



ఆంగ్ల ఆమోదము: 6/14. అనువాద ఆమోదము: 6/14.
Translation of *Visiting Teaching Message, July 2014* యొక్క అనువాదము. Telugu. 10867 421